



# హనోకు కల - భాగం 2

హనోకు –స్పెయిన్

గత వారం కథ నుండి : స్పెయిన్లో తాను ఒక కలలాంటి జీవితాన్ని గడుపుతున్నట్లు హనోకు కు అనిపించింది. బార్సిలోనాలో ఒక వ్యాపార భాగస్వామితో కలిసి అతనికి ఒక విజయవంతమైన ఫిజియో థెరపీ క్లినిక్ ఉంది. అతని భార్య, ఇంగ్రిడ్, ఒక సెవెంత్డే ఎడ్వెంటిస్ట్ నర్సింగ్ హోమ్లో ఫిజియో థెరపిస్టుగా పనిచేసేది. మరియు వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు, వారు స్థానిక ఎడ్వెంటిస్ట్ పాఠశాలకు వెళ్లడాన్ని ఇష్టపడేవారు. కాబట్టి, సగుంటో అడ్వెంటిస్ట్ కళాశాలకు వెళ్లి పాస్టర్ కావడానికి చదవాలనే ప్రేరణ తనకు ఎందుకు కలుగుతుందో హనోకు కి అర్థం కాలేదు. ఒక రోజు, హనోకు మరియు అతని వ్యాపార భాగస్వామి ఒక పెద్ద వ్యాపార విస్తరణకు సంబంధించిన పత్రాలను ఖరారు చేస్తుండగా, ఆ భాగస్వామి అతన్ని "నువ్వు ఎందుకు పాస్టర్ కాలేదు?" అని అడిగాడు.

ఆ రాత్రి, హనోకు , తనకు , తన వ్యాపార భాగస్వామికి మధ్య జరిగిన ఆ సంభాషణ గురించి ఇంగ్రిడ్కు చెప్పాడు. మరుసటి రోజు, హనోకు ఆ పత్రాలపై సంతకం చేయవలసి ఉంది. చాలా నెలలుగా హనోకును పాస్టర్ కావాలని ప్రోత్సహిస్తున్న ఇంగ్రిడ్, "దేవా, నీ మౌనం మీద ఆధారపడి మేము ప్రణాళికలు వేసుకోలేము. మేము ఏ దిశలోనైనా వెళ్ళవచ్చు, కానీ దయచేసి దానిని నీ చిత్తంగా మార్చు."అని తీవ్రంగా ప్రార్థించింది:

మరుసటి ఉదయం, హనోకు తన వ్యక్తిగత ప్రార్థన కోసం మేల్కొన్నాడు. బైబిలు చదివి, ప్రార్థించిన తరువాత, అతను పెద్దల బైబిల్ అధ్యయన మార్గదర్శి యందు, అబ్రహాము విశ్వాసం గురించిన అధ్యయనాన్ని తెరిచాడు. దేవుడు అబ్రహామును తన దేశాన్ని విడిచిపెట్టి, తాను చూపించే ప్రదేశానికి వెళ్ళమని ఎలా అడిగాడో అతను చదివాడు. హనోకు "ప్రభువా, మీరు మాట మాత్రము సెలవిచ్చినట్లయితే,అది చాలా సులభం. మేమందరమూ మీ నుండి ఒక ప్రత్యక్ష ఆదేశమును వినాలని కోరుకుంటున్నాము" అని ప్రార్థించాడు,

ఉదయం 7 గంటలకు, హనోకు ఫోన్ మోగింది. అది సగుంటో ఎడ్వెంటిస్ట్ కళాశాల అధ్యక్షుడు."ఇంత పొద్దున్నే ఫోన్ చేసినందుకు క్షమించండి,కానీ మీరు అప్పటికే వాట్సాప్లో చురుకుగా ఉండటం చూశాను, అందుకే మీరు మేల్కొని ఉన్నారని నాకు తెలిసింది. నేను మిమ్మల్ని ఒక విషయం అడగడం కోసం ఫోన్ చేసాను " అని ఆ అధ్యక్షుడు అన్నారు ."

"ఏమిటి సంగతి? చెప్పండి " అని ఎనోక్ అడిగాడు.

"మీకు నచ్చకపోతే, వద్దు అని చెప్పడానికి సంకోచించకండి, కానీ దేవుడు నా

హృదయంలో ఉంచిన ఒక విషయాన్ని నేను అడగాలనుకుంటున్నాను. మీరు, మీ భార్య సగుంటో ఎడ్వెంటిస్ట్ కళాశాలకు రావాలని మేము కోరుకుంటున్నాము. మీరు బాలురకు డీన్‌గా, మీ భార్య బాలికలకు సహాయక డీన్‌గా ఉద్యోగం చేయాలి. మేము మీకు జీతం, వసతి కల్పిస్తాము."అని ఆయన చెప్పాడు.

హానోకు తన చెవులను తాను నమ్మలేకపోయాడు. దేవుడు అబ్రహాముతో మాట్లాడినట్లే, ఎడ్వెంటిస్ట్ కళాశాల అధ్యక్షుడు అతనితో నేరుగా మాట్లాడుతున్నాడు.

అధ్యక్షుడు ఉద్యోగాల గురించి వివరించడం ముగించిన తర్వాత, "సరే, ఇప్పుడు మీరు వద్దు అని చెప్పవచ్చు. మీకు సొంత వ్యాపారం ఉందని నాకు తెలుసు, కానీ నేను అడగక తప్పలేదు," అన్నారు.

ఆ మాటలు విన్న హానోకు కు నోటా మాట రాలేదు." తాను చాలా సంవత్సరాలుగా పాస్టర్ అవ్వాలని కలలు కన్నానని అది ఎప్పుడూ అసాధ్యంగా అనిపించేదని, ఇప్పుడు, అధ్యక్షుడి ఆహ్వానం చివరికి, దేవుడే మార్గం తెరుస్తున్నట్లుగా అనిపించిందని" ఆయనతో చెప్పాడు. అందుకు అధ్యక్షుడు ఆశ్చర్యపోయాడు. ఆ ఫోన్ కాల్ తర్వాత, ఇంగ్రిడ్ ఏమి జరిగిందని హానోకును అడిగింది.

"సగుంటో ఎడ్వెంటిస్ట్ కాలేజీ అధ్యక్షుడు ఇప్పుడే నాకు ఫోన్ చేశారు. ఆయన మనల్ని సగుంటో ఎడ్వెంటిస్ట్ కాలేజీలో డీన్‌లుగా పని చేయడానికి రమ్మని కోరుతున్నారు." అని హానోకు చెప్పాడు. ఇంగ్రిడ్ ఏడవడం మొదలుపెట్టింది. అంతకు ముందు రోజు రాత్రి ఆమె దేవుడు తన చిత్తాన్ని బయలుపరచాలని ప్రార్థన చేసింది. కానీ తన తండ్రి ఇటీవల మరణించినప్పటి నుండి, తన తల్లికి దగ్గరకు వెళ్ళాలని ఆమె వ్యక్తిగతం గా కోరుకొనెను.

"సగుంటో ఎడ్వెంటిస్ట్ కాలేజీ కి వద్దు, నేను మా అమ్మ దగ్గరికే వెళ్లాలనుకుంటున్నాను" అని ఇంగ్రిడ్ చెప్పింది.

సగుంటోకి వెళ్లడానికి తనకు దేవుని నుండి స్పష్టమైన సంకేతం కావాలని ఆమె హానోకు తో చెప్పింది."ఇప్పుడు జరిగింది సరిపోదని నువ్వు అనుకుంటున్నావా?" అని హానోకు అడిగాడు."లేదు, నాకు నా సొంత సూచన కావాలి," అని ఆమె బదులిచ్చింది. హానోకు మరియు ఇంగ్రిడ్ కలిసి ప్రార్థించారు. న్యాయాధిపతులు 6వ అధ్యాయంలో గిద్యోను గొర్రె ఉన్నితో ఒకటి కాదు, రెండు సూచనలు పొందిన సంగతిని జ్ఞాపకం చేసుకొని, తమకు కూడా అలాగే చేయమని దేవునిని అడిగారు.

మరుసటి రోజు ఉదయం, పనికి వెళ్తూ, ఇంగ్రిడ్ ప్రార్థించింది. కోవిడ్ లాక్డౌన్ సమయంలో తను, హనోకు కలిసి తయారు చేసిన ఒక బైబిల్ బోర్డ్ గేమ్ ఆమెకు గుర్తుకు వచ్చింది. వారు దానిని స్పెయిన్లోని ఎడ్వెంటిస్ట్ చర్చి యూత్ విభాగానికి సమర్పించారు, కానీ నెలల తరబడి వారి నుండి ఎటువంటి స్పందన రాలేదు. "ఒకవేళ యూత్ డైరెక్టర్ ఆ

గేమ్ గురించి నన్ను సంప్రదిస్తే, మనం సగుంటోకు వెళ్ళడానికి  అది ఒక సూచనగా నేను భావిస్తాను."అని  ప్రార్థించింది,

తరువాత తన ప్రార్ధనను ఆమె పునరాలోచించుకుంది. "అది అడగడానికి చాలా ఎక్కువ," . "యూత్ డైరెక్టర్ ఫోన్  చేయాల్సిన అవసరం నాకు లేదు. దేవా ! ఇది నీ చిత్తమని నువ్వు స్పష్టం చేస్తే చాలు."అని ఆమె దేవునితో చెప్పింది

ముప్పై నిమిషాల తరువాత, యూత్ డైరెక్టర్ ఆమె ఫోన్‌కు మెసెజ్  పంపారు. అతను ఇలా రాశాడు, "బైబిల్ బోర్డ్ గేమ్ ను మేము ఇంకా పరిశీలిస్తున్నామని మీకు తెలియజేయాలనుకున్నాను."

అంతే. వెంటనే ఇంగ్రిడ్ హానోకుకు ఫోన్ చేసింది. "మనం  సగుంటో వెళ్తున్నాం," అని ఆమె అంది. "ఏమైంది?" అని అతను అడిగాడు.

"ఈ రాత్రికి  ఇంట్లో చెబుతాను." అని  ఇంగ్రిడ్ అన్నది.

ఇప్పుడు,హానోకు మరియు ఇంగ్రిడ్ లు సగుంటో  ఎడ్వెంటిస్ట్  కళాశాలలో నివసిస్తూ, అక్కడే పనిచేస్తున్నారు. వారి ఇద్దరు కుమారులు అదే ప్రాంగణంలోని ఒక ఎడ్వెంటిస్ట్ పాఠశాలలో చదువుతున్నారు. తన ఫిజియోథెరపీ సెంటర్ లోని తన వాటాను విక్రయించిన హానోకు  ప్రస్తుతం థియోలజీ అభ్యసిస్తూ, పూర్తి సమయం యేసు గురించి సంతోషంగా బోధిస్తున్నాడు.

"దేవుని స్వరాన్ని, ఆయన చిత్తాన్ని వినడానికి, అలాగే ఆయన మమ్మల్ని ఏది చేయమని కోరినా దానికి సిద్ధంగా ఉండాలని మేము నిర్ణయించుకున్నాము," అని హానోకు అన్నాడు. "మా జీవితాలు మా సొంతం కాదు. దేవుడే మమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చాడు; ఇకపై, ఆయన మమ్మల్ని ఎక్కడికి పంపితే అక్కడికే మేము వెళ్తాము."

గతంలో సేకరించిన " 13 వ సబ్బాతు కానుకలను, "క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ కానుకలు" అని కూడా పిలుస్తారు. ఈ కానుకలతో కొంత భాగం , సగుంటో  ఎడ్వెంటిస్ట్ కళాశాల  లోని థియోలజీ విభాగాన్ని విస్తరించడానికి వినియోగించ బడినది. సరిగ్గా అక్కడే హానోకు  ప్రస్తుతం చదువుకుంటున్నాడు. మరి కొంత భాగం, ఇంగ్రిడ్  పనిచేస్తున్న బాలికల వసతి గృహాన్ని నిర్మించడానికి సహాయపడింది. ఆ కానుకలు హానోకు, ఇంగ్రిడ్ మరియు ఇతరుల జీవితాల్లో ఎటువంటి గొప్ప మార్పును తీసుకువచ్చాయో, అదే విధంగా ఈ త్రిమాసం లో మీరు అందించే కానుకలు కూడా అనేక జీవితాలను నిత్యత్వం కోసం తీర్చిదిద్దడంలో సహాయపడుతుంది. స్పెయిన్ దేశం తో పాటు, ఉన్న ఇంటర్ యురోపియన్ డివిజన్  మిషన్ ప్రాజెక్టుల కోసం మీరు ధారాళముగా సమర్పించుచున్న కానుకలు బట్టి మీకు మా కృతజ్ఞతలు.